www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 23 మే 2025

5

24న ముమ్మిడివరంలో జాబ్ మేళా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఈ నెల 24వ తేదీన స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డి.హరిశేషు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. 560కి పైగా ఉద్యోగాలకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో ఎస్-ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, బి టెక్, డి/బి/ఎం ఫార్మసీ చదివిన యువత అర్హులన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు బయో డేటా, ఆధార్, పాస్ పోర్ట్ సైజు ఫోటోతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 82476 45389 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రైతుకు దక్కని సహకారం

-12 ఏళ్లుగా త్రీమెన్ కమిటీలతో కాలయాపన

- కూటమి ప్రభుత్వంపైనా సన్నగిల్లుతున్న ఆశలు

ప్రజాశక్తి - మామిడికుదురు

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నా...సకాలంలో రుణాలు అందాలన్నా, ఎరువులు, పురుగుమందులు అందాలన్నా వ్యవసాయ పరపతి సంఘం ద్వారానే సాధ్యం. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నా వ్యవసాయ పరపతి సంఘం పాలకవర్గాలు కీలకం. అటువంటి పిఎసిఎస్‌లకు పాలకవర్గాలు లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 2013 ఫిబ్రవరి 4వ తేదీతో అప్పటి పాలకవర్గాలకు పదవీకాలం ముగిసిపోయింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో సాధారణ ఎన్నికలకు ఏడాది కాలం మాత్రమే ఉండటంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పిఎసిఎస్‌లకు పర్సన్‌ఇన్‌ఛార్జులతో పాలన సాగించింది. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరమైన రీతిలో ఓటమి పాలైయింది. తెలుగుదేశం పార్టీ అధికార పగ్గాలను చేపట్టింది. అప్పటి వరకూ పర్సన్ ఇన్‌ఛార్జుల పాలనలో ఉన్న పిఎసిఎస్‌లకు ఎన్నికలు నిర్వహిస్తారని రైతులు భావించారు.

అయితే టిడిపి ఐదేళ్ల పాలనలోనూ అదే తంతు కొనసాగింది. కొద్దికాలం పర్సన్‌ఇన్‌ఛార్జులతోనూ, మరికొంత కాలం త్రీమెన్ కమిటీలతో పాలన సాగించారు. టిడిపి పాలనలో ఐదేళ్లు ఎన్నికల నిర్వహించకుండానే పిఎసిఎస్‌ల నిర్వహణ సాగిపోయింది. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ పాలనలోనైనా పిఎసిఎస్‌లకు ఎన్నికలు నిర్వహిస్తారని రైతులు ఎదురుచూపులు చూశారు. కానీ ఆ ప్రభుత్వం సైతం ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించాల్సిన ఎన్నికలను పక్కన పెట్టి త్రీమెన్ కమిటీల పేరుతో ఆ పార్టీ నాయకులను నియమించుకుని పబ్బం గడుపుకుంది. 2024లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోరమైన రీతిలో ఓటమి పాలైయింది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీల నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికార పగ్గాలను చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావస్తుంది. అయితే నేటికీ వ్యవసాయ పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి.

పాలకవర్గం ఎన్నిక తప్పనిసరి

జిల్లాలో 166 వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానికి అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడుతో పాటు మరో 11 మంది డైరెక్టర్లు ఉంటారు. ఆయా సొసైటీలలో సభ్యులుగా ఉన్న రైతులు తమ ఓటు హక్కు ద్వారా డైరెక్టర్‌లను ఎన్నుకుంటారు, వీరంతా కలిసి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎంపిక చేసుకుంటారు. రైతులతో ఎన్నికయ్యే డైరెక్టర్లలో అధికార, ప్రతిపక్షాలకు చెందిన వారు ఉంటారు. దీనివల్ల పాలకపక్షం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం తావుండని పరిస్థితి ఉండేది. తద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించడానికి అవకాశం ఉంది. కావున తప్పనిసరిగా ప్రజాస్వామ్యబద్ధంగా పిఎసిఎస్‌లకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతులకు సహకారం ఇలా...

పిఎసిఎస్‌ల్లో పాలకవర్గాలు ఉండటంతో రైతులకు ఎంతో సహకారం ఉండేది. ముఖ్యంగా మద్దతు ధరకు ధాన్యము కొనుగోలు చేయడం, ఎరువులు, పురుగుమందులు నాణ్యమైనవి అందుబాటులోకి తెచ్చేందుకు పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించేది. రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాల మంజూరు, ఎక్కువమందికి ప్రభుత్వ పథకాలు అందేందుకు పిఎసిఎస్‌ల కీలకపాత్ర పోషించేవి. ప్రస్తుతం పిఎసిఎస్‌లకు పాలకవర్గాలు లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యంగా రైతులను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఎన్నికలు నిర్వహించాలి

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి. ఎన్నికలు నిర్వహణతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. త్రీ మాన్ కమిటీల ఏర్పాటు వల్ల ఏక పక్ష నిర్ణయాలతో రైతులకు వనగూరేదేమీ లేదు. తక్షణమే కూటమి ప్రభుత్వం పిఎసిఎస్‌లకు ఎన్నికలు నిర్వహించాలి.

-తాటికాయల ఉదయ భాస్కర్, రైతు, నగరం

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఐ.పోలవరం, టి.కొత్తపల్లి పంచాయతీలోల జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు మాట్లాడుతూ పని ప్రదేశంలో కనీస వసతులు ఉండట్లేదని, మెడికల్ కిట్లు, టెంట్లు వేయటం లేదని, ఎక్కువ సమయం పని చేయిస్తున్నారని, ఆరు వారాల నుంచి కూలి డబ్బులు చెల్లించడం లేదని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటాల పని ఫలితంగానే ఉపాధిహామీ చట్టం అమల్లోకి వచ్చిందని అన్నారు. నేటి పాలకులు నిర్లక్ష్యం కారణంగా ఈ చట్టం నీరు గారు తొందని అన్నారు. ఈ చట్టాన్ని కాపాడుకుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని అన్నారు. గతంలో పని ప్రదేశాల్లో అనేక సౌకర్యాలు ఉండేవని, వాటిని నేటి ప్రభుత్వాలు ఎత్తివేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా పని ప్రదేశాల్లో కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని, రూ.600 వేతనం ఇవ్వాలని, పోరంబోకు, కాల్వగట్టు రోడ్డుల పక్కన ఉన్న కొబ్బరి చెట్లు పేదలకు లీజుకు ఇవ్వాలని, రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు జి.దుర్గాప్రసాద్, ఉపాధి కార్మికులు డి.వెంకటేశ్వరావు, పాటి ఈశ్వరి, ఎం.సూర్యనారాయణ, గుత్తుల మంగాదేవి, అప్పాడి కృష్ణవేణి, మెల్లం బలరాం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - అమలాపురం

విఆర్ఒలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విఆర్ఒల సంఘం నాయకులు కోరారు. గురువారం సంఘ నాయకులు జాయింట్ కలెక్టర్ నిషాంతిని కలసి వినతపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ జెఎసి ఛైర్మన్ వాసా శామ్యూల్‌దివాకర్, జిల్లా అధ్యక్షులు సాధనాల యల్లేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజి మాట్లాడారు. క్లస్టర్ విధానంలో రెండు సచివాలయాలకు కలిపి ఒకే విఆర్ఒను మ్యాపింగ్ చేస్తున్న పరిస్థితుల్లో ఒక సచివాలయానికి ఒక విఆర్ఒ ఉండేట్లు నిర్ణయం తీసుకోవాలని కోరారు. విఆర్ఒల సంఖ్య తగ్గకుండా చూడాలని, ఒక సచివాలయానికి ఒక విఆర్ఒ పని చేస్తున్న సమయంలో క్షణం తీరిక లేకుండా పోతుందని, అలాంటిది రెండు సచివాలయాలకు ఒక విఆర్ఒను నియమిస్తే పని భారం పెరిగిపోయే అవకాశం ఉందన్నారు. పని భారంతో ఒత్తిడిని తట్టుకోలేక అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సహా అధ్యక్షులు కెవి.గణేష్, కొత్తపేట, రామచంద్రపురం డివిజన్లకు చెందిన నాయకులు ఇవివి.సత్యనారాయణ, బాబ్జి, స్వామినాయుడు పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం ఇస్తున్న విఆర్ఒల సంఘం నేతలు

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వేగాయమ్మపేటలో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వైసిపి నాయకుడు పిల్లి సూర్యప్రకాష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ మంజూరు చేసిన రూ.25 లక్షలతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రాజ్యసభ సభ్యుల నిధులతో సిసి రోడ్డు, సామాజిక భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, సర్పంచ్ తుకారం, నాయకులు కాళ్ళ సత్యనారాయణ, సంఘ పెద్దలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న ధనరాజు

ద్వాక్రా మహిళల జీవనాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

ద్వాక్రా మహిళల జీవనాభివృద్ధి మెరుగుదల కోసం ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్ చర్యలు తీసుకుంటున్నట్లు మండల ఇన్‌ఛార్జ్ ఎపిఎం ఎం.ధనరాజు అన్నారు. గురువారం మండలంలోని చెముడులంకలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆన్‌లైన్ యాప్ ద్వారా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో విఓఎల ఆధ్వర్యంలో ఈ ఏడాది ద్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఎంత అప్పు అవసరం, ఏ నెలలో ఆ అప్పు కావాలి అనే వివరాలను సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని అన్ని సంఘాల సభ్యులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ రుణ, జీవనోపాదుల ప్రణాళిక చేస్తున్న ఎన్యూమరేటర్లతో స్వయంగా మాట్లాడి చేస్తున్న విధానాన్ని పరిశీలించి యాప్‌లో నిక్షిప్తం చేయాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొత్తపల్లి ధనలక్ష్మి, మండల సమాఖ్య అకౌంటెంట్ ఎం.నవీన్‌కుమార్, విఓఎలు, ఎన్యూమరేటర్లు, ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఆకలి తీర్చే అక్షయపాత్రగా అన్న క్యాంటీన్లు

ప్రజాశక్తి - అమలాపురం

అన్న క్యాంటీన్‌లో భోజనం వడ్డిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పేద ధనిక తేడా లేకుండా అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానాన్ని మహా భాగ్యంగా భావించాలన్నారు. కేవలం రూ.5 లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేయడం ఆషామాషీ కాదని, నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి 15 రోజులకు ఒకసారి ఆర్‌టిజిఎస్, ఐవివిఆర్ఎస్‌ల ద్వారా లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లు ప్రతి నియోజక వర్గంలో ఉండాలని సంకల్పించి మరో 70 అన్న క్యాంటీన్లకు టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ఇకపై 175 నియోజకవర్గాలలో అన్నా క్యాంటీన్లు నడుస్తాయన్నారు. వీటి నిర్వహణకై కమిటీని ఏర్పాటు చేసి సొసైటీని నియమించామన్నారు. స్థానికంగా పుర ప్రజలు తమ తమ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌లో ఆరోజు భోజన ఖర్చును విరాళంగా అందించవచ్చునని సూచించారు. అదేవి ధంగా దాతలు ముందుకు వచ్చి ఒక నెల ఖర్చును కూడా అందించి దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు. నిరాశ్రయులు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో ఈ కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంఎల్ఎలు అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు, అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, ఆర్‌డిఒ కె.మాధవి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, మెట్ల రమణబాబు, మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్.రాజు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మరమ్మతుల పూర్తికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జూన్ 12వ తేదీ నాటికి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని భవనాలకు సంబంధించి మరమ్మతు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా, మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యసన సామర్థ్యాలను పెంచి బడి మానివేస్తున్న వారి సంఖ్యను, ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెట్టిందని తెలిపారు. అందుకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో చేపట్టాల్సిన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. తరగతి గదులు, పాఠ్య పుస్తకాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో వచ్చే విద్య సంవత్సరం నుంచి తొమ్మిది రకాల పాఠశాలల తో పాటుగా క్లస్టర్ అకాడమిక్ టీచర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. నూతన విద్యా విధానం విద్యాహక్కు చట్ట ప్రకారం ఆదర్శ ప్రైమరీ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక గది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల అభివృద్ధి కొరకు 'మనబడి - మన భవిష్యత్తు' కింద పాఠశాల విద్యా కమిటీలకు మంజూరైన నిధులలో మిగిలిన నిధులు వివరాలను రెండు రోజులలో సమర్పించాలని ఆదేశించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు సరఫరాకి సంబంధించి ఇప్పటివరకు బెల్టులు, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులు, 80 శాతం పాఠ్యపుస్తకాలు సరఫరా అయ్యాయని, మిగిలిన మెటీరియల్ జూన్ 5 నాటికి ప్రభుత్వం నుంచి రానిపక్షంలో తన దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఒ షేక్ సలీంభాష, సర్వ శిక్ష సహాయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి. మమ్మీ, సిఎంఒ వివి.సుబ్రహ్మణ్యం, ఎంఇఒలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ అఖిల

మండలంలోని అంగర పిహెచ్‌సిని గురువారం ఆర్‌డిఒ డి.అఖిల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె అవుట్ పేషెంట్, ఫార్మసీ, లేబరేటరీ, ప్రసూతి విభాగాలను తనిఖీ చేసి, పేషెంట్లకు అందుతున్న సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్ పి.చిన్నారావు, డివిజనల్ వైద్యాధికారి డాక్టర్ ఎన్.ప్రశాంతి, డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, సూపర్‌వైజర్ జి.కమలశేషు, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట 33/11 కెవి లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం, కొత్త బ్రేకర్ ఎరక్షన్ కొరకు నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ కె.రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొత్తపేట, కేదార్లంక, నారాయణలంక, వాడపాలెం, బండారుపేట, చిన్నమెరక, పెద్ద మెరక, మద్దులమెరక, పనసల దొడ్డి, కొత్తపేట చిన్నగులపాలెం, పెద్దగులపాలెం, బోడిపాలెం, మందపల్లి, ఏనుగు మహల్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండలంలోని గుత్తెనదీవి పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి రోడ్డులోని కరవాకుల్లంక బస్సు షెల్టర్ దగ్గర కుంగిపోయిన కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక టిడిపి నాయకుడు చిక్కాల శ్రీనివాస్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మార్గంలో ఎదుర్లంక, యానం, జి.మూలపొలం, యర్రగురువు, జి.వేమవరం, గోగుల్లంక, గుత్తెనదీవి గ్రామ ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని అన్నారు. రాత్రి సమయంలో కుంగిన కల్వర్టును దాటేందుకు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కల్వర్టుకు తాత్కాలిక రక్షణ చర్యలు మాత్రమే అధికారులు చేపట్టారని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని, తక్షనమే ఆర్ అండ్ బి అధికారులు కుంగిన కల్వర్టుకు శాశ్వత రివిట్‌మెంట్ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

మెగాస్టార్ జన్మదిన బోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ఆవిష్కరించారు. గురువారం స్థానిక హోటల్ శుభగృహ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. చిరంజీవి అభిమాన సంఘ నాయకులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, యాళ్ళ నాగసతీష్, కల్వకొలను తాతాజీ, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, డాక్టర్ కొప్పుల నాగమానస, కౌన్సిలర్లు పిండి అమరావతి, గండి హారిక, గోలకోటి విజయలక్ష్మి, బొర్రా వెంకటేశ్వరరావు, నాయకులు చిక్కాల గణేష్, నల్లా స్వామి, దుర్గా, అబ్బాయి వెంకన్న పాల్గొన్నారు.

రథశాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వరస్వామి రథశాల నిర్మాణానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంఎల్ఎ బండారు సత్యానందరావు గురువారం శంకుస్థాపన చేశారు. తొలుత ఆలయానికి వచ్చిన వారికి ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన రూ.38 లక్షలతో నిర్మించే రథశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారికి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ శ్రీకర్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పాలకులు వేరైనా విధానాలు అవే తప్పని ఇబ్బందులు

సమస్యలపై నిలదీసిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సత్యవతి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజాప్రతినిధులు ఎండగట్టారు. గురువారం ఎంపిపి కోలాటి సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పలు ప్రభుత్వ శాఖల అధికారుల తీరుపై నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని, లైన్‌మేన్ స్థానికంగా ఉండటం లేదని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించకపోతే ప్రజాప్రతినిధులుగా తాము ఎందుకని సర్పంచ్ రంబాల రమేష్, ఎంపిటిసి సంఘాని మునీంద్రవర్మ నిలదీశారు. సిబ్బంది కొరత ఉందని, ఇకపై ఆలా జరగకుండా చర్యలు తీసుకుంటానని విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. వ్యవసాయ పనుల కాలంలో ఉపాధి హామీ పనులు చేపట్టడంపై జడ్‌పిటిసి నెల కిషోర్‌కుమార్, ఎంపిటిసి గెద్దాడ గుణవేణుకుమార్ ఎపిఒను నిలదీశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ హామీ ఇచ్చారు. బలుసుతిప్ప - కాకినాడ బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపిటిసి కోరారు. కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని వేట్లపాలెంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని వైస్ ఎంపిపి-2 సానబోయిన నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.వెంకటచలం, తహశీల్దార్ సునీల్‌కుమార్, అధికారులు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, వేణు, శ్రీనివాస్, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్యనారాయణ

ప్రధాన రోడ్డును అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

లూటుకుర్రు పంచాయితీ నుంచి బాడిలంక వరకు వెళ్లే ప్రధాన రహదారిని ఆధునికీకరణ చేయాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణను ప్రజలు కోరారు. గురువారం గ్రామానికి వచ్చిన ఎంఎల్ఎకు స్థానికులు లూటుకుర్రు-బాడిలంక రోడ్డుతోపాటు, డ్రెయిన్‌పై వంతెనను ఆధునికీకరణ చేయాలని కోరారు. దీనిపై ఎంఎల్ఎ సంబంధిత శాఖ అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడారు. ప్రధాన రహదారి తోపాటు, వంతెనను అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మినీ ట్రాక్టర్‌ను అందజేశారు. జనసేన సభ్యత్వ డిజిటల్ గుర్తింపు కార్డులను జనసేన కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడబాల రామసత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు నామన వెంకటేశ్వరరావు, కూటమి పార్టీల నాయకులు విళ్ళ సుబ్బారావు, బోనం బాబు, మద్దాల పెద్దకాపు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

శ్యామ్ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుడు మెరుగు శ్యామ్ (19) మృతదేహం గురువారం లభ్యమైంది. ఉప్పాడ నాయకర్ కాలనీకి చెందిన మెరుగు శ్యామ్, వంక ఇసాక్, రామిశెట్టి వీరబాబు సోమవారం అర్ధరాత్రి వేటకు వెళ్లారు. తుపానుకారణంగా అలలు ఉధృతికి బోటు బోల్తా కొట్టడంతో సముద్రంలో పడిపోయిన ఇసాక్, వీరబాబు సురక్షితంగా హోప్ ఐలాండ్‌కు చేరుకున్నారు. శ్యామ్‌కు ఈత రాకపోవడంతో గల్లంతయ్యాడు. అతడి మృతదేహం కోసం మత్స్యకారులు రెండు రోజుల నుండి సముద్రంలో గాలింపు చేపట్టారు. హోప్ ఐలాండ్ తీరంలో మృతదేహాన్ని గుర్తించి మత్స్యకారులు స్వగ్రామానికి తీసుకొచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని రౌతులపూడి, బంగారిపేట రహదారి మధ్య గురువారం ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. రౌతులపూడి గ్రామానికి చెందిన మోర్త రమేష్‌బాబు, గేదం ప్రసాద్ బైకుపై రౌతులపూడి వస్తుండగా బొలెరో వాహనం ఢీకొనడంతో రమేష్ బాబు రహదారిపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. రమేష్ బాబును రౌతులపూడి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా వైద్యచికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి- శంఖవరం

స్థానిక జెడ్‌పి హైస్కూల్లో రెండు రోజులు కిందట స్కూలు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు చోరీ చేసిన సంఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు అన్నవరం పోలీసులు తెలిపారు. శంఖవరం గ్రామానికి చెందిన గామాల అశోక్, బోడపాటి చిన్నోడును అరెస్టు చేసి వారి వద్ద ఆటో సీజ్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.

వాహనాలపైకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-పిఠాపురం

పాదగయ సెంటర్‌లో బుధవారం అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. బైకుపై ప్రయాణిస్తున్న ముగ్గురిని ఢీకొని పాదగయ క్షేత్రం వద్ద నిలిపివుంచిన బైకులపైకి దూసుకెళ్లింది. బైకుపై ఉన్న ముగ్గురికి తీవ్రగాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని స్థానిక ఇందిరానగర్‌కు చెందిన పి.కృష్ణ, ఎ.వెంకటేష్, కె.మహేంద్రగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనలో ఐదు బైకులు ధ్వంసం అయ్యాయి. కారులో బెలూన్ ఓపెన్ కావడంతో... కారులో ప్రయాణిస్తున్నవారికి ప్రమాదం తప్పింది. అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నాలుగేళ్ల జైలుశిక్ష

ప్రజాశక్తి -దేవరపల్లి

హత్య కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. 2017లో దేవరపల్లి రంగరాయ కాలనీలో బందపురం గ్రామానికి చెందిన షేక్ సయ్యద్ బాజీ బావమరిడి షేక్ కరీముల్లాను కత్తితో నిరికి చంపాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన భార్య కాపురానికి రావట్లేదని, దీనికి కారణంతో కరీముల్లానే అనే కోపంతో ఈ దారుణానికి ఒడిగట్టి గుర్తించి కోర్టులో హాజరపరిచారు. నేరం రుజువు కావడంతో నాలుగేళ్ల జైలు, రూ.1500 జరిమానా విధిస్తూ కొవ్వూరు ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జివిఎల్ సరస్వతి తీర్పు నిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి కాకులపాటి వెంకటరమణ వాదించారు.

తల్లి, కుమార్తెకు గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎడిబి రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కూతురు గాయపడ్డారు. తాళ్లరేవుకు చెందిన సాహితి ఆదిత్య యూనివర్సిటీలో గురువారం ఎంసెట్ ఎగ్జామ్ రాసి అనంతరం తన తల్లితో కలిసి స్కూటీపై తాళ్ళరేవు వెళుతుండగా ఎడిబి రోడ్డులో ఆగి ఉన్న వ్యానును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తల్లీ కూతురు గాయపడ్డారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో పది మందికి గాయాలు

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 10 మందికి గాయాలయ్యాయి. సిఐ వీరయ్య గౌడ్ తెలిపిన వివరాల మేరకు ఏలూరు జిల్లా ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నాగుల వెంకటేశ్వరరావు, నాగుల రాజ్యలక్ష్మి, బి.రఘుబాబు, బి. లక్ష్మీదుర్గ, తాళం రాధ, బి.దేవిక, బి. లోకేశ్వరరావు, బి.దేవేంద్ర, ఎన్.పావని టాటా మేజిక్ వ్యాన్ డ్రైవర్ చింతలచెరువు మధు అన్నవరంలో సత్యనారాయణ స్వామి దర్శనానికి బుధవారం రాత్రి బయలు దేరారు. అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిలోని వైఎస్ఆర్ జంక్షన్ వద్ద ఆగిఉన్న లారీని ఈ వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగుల వెంకటేశ్వరరావు, నాగుల రాజ్యలక్ష్మి, బి.రఘుబాబు, బి.లక్ష్మీదుర్గ, తాళం రాధ, బి.దేవిక, డ్రైవర్ కు తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108లో చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వీరందరూ ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అధికంగా మద్యం తాగడంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని నడుపల్లి పంచాయతీ పరిధి నడిపల్లి కోటకు చెందిన చదలవాడ ప్రసాద్(37) మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. ఆహారం తీసుకోకుండా అధిక మద్యం తాగడంతో స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. భార్య చదలవాడ ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వర రావు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన

-కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట
-మినీ మహానాడులో మంత్రి అచ్చెన్నాయుడు

మిని మహానాడులో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజలు సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జిల్లా మినీమహానాడు జరిగింది. టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ మహానాడులో మంత్రి పాల్గొని మాట్లాడారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో సిఎంగా ఉన్నప్పుడే చంద్రబాబు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. 2019లో ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడని అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి ఎలా అభివృద్ధి చేద్దామని సిఎం చంద్రబాబు ఆలోచిస్తే, రాష్ట్రంలో ఏ వనరులను ఎలా దోచుకోవాలి అని జగన్మోహన్ రెడ్డి ఆలోచించాడన్నారు. మద్యం, ఇసుక మాఫియా ద్వారా వేల కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఎపి ఉజ్వల భవితకు 2029లో కూడా సిఎంగా చంద్రబాబుని గెలిపించుకోవాలన్నారు. ఇందుకు మనమంతా ఆయనతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎంపిపిలు, జడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు సూపర్ 6 పథకాలను వివరించి వాటిని అమలు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు దాట్ల బుచ్చిబాబు, అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌డిఎం సాహూకు ఘన స్వాగతం

సాహూను సత్కరిస్తున్న ఎల్ఐసి ఏజెండ్స్ అసోసియేషన్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రాజమహేంద్రవరం డివిజనల్ ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సత్యనారాయణ సాహూకు ఘన స్వాగతం లభించింది. గురువారం స్థానిక ఎల్ఐసి బ్రాంచ్‌ను మార్కెటింగ్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, సేల్స్ మేనేజర్ ఎన్ఎస్ఎస్.శర్మ ఆయనతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అమలాపురం ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఇండియా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సానబోయిన వీరభద్రరావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ సాహూ మాట్లాడుతూ డివిజన్లో ఒక ప్రత్యేక స్థానం అమలాపురం బ్రాంచ్‌కి ఉందని, దానిని ఆ స్థానంలో ఉంచేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం బ్రాంచ్ మేనేజర్ కె.సుధాకర్‌రెడ్డి, అంబాజీపేట మేనేజర్ రవీంద్రకుమార్, ఎబిఎం వి.ప్రసన్నకుమార్, ఎఓఐ యూనియన్ ట్రెజరర్ బొమ్మ శివస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.నాగేంద్రకుమార్, సెక్రెటరీ జి.వినాయకరావు, యూనియన్ ప్రతినిధులు మధు, ఏసుదాస్, శ్రీనివాస్‌గౌడ్, వీరస్వామి, శ్రీనివాసరావు, కెఎన్.శెట్టి, లంకేశ్వరుడు, యోహాన్, రామకృష్ణ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఇదే...

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ది సెంట్రల్ డెల్టా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేషన్ అధ్యక్షునిగా నల్లా శ్రీరాములు, గౌరవ అధ్యక్షునిగా కురచ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా కోరసిక శ్రీనివాసరావు, కార్యదర్శిగా పోలిశెట్టి రాంబాబు, జాయింట్ సెక్రటరీలుగా నల్లా భాస్కరరావు, అల్లూరి బాల సురేంద్రవర్మ, ట్రెజరర్‌గా షేక్ నజరుద్దీన్ ముఖ్య సలహాదారుగా అడపా జనార్ధన్ రావు ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం ఏడాదిపాటు కొనసాగనుంది. నూతనం కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అంగన్‌వాడీ సాధికారిత రాష్ట్ర కార్యదర్శి మెండి కమల సూచించారు. గురువారం స్థానిక బుద్ధపార్కు ఆవరణలో మెప్మా మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ సమక్షంలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ హితం కోరి ప్రతి మహిళ మొక్కల సంరక్షణను బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రభుత్వం పర్యావరణ సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటి మిషన్ మేనేజర్ భాస్కర్, డ్వాక్రా రిసోర్స్‌పర్సన్స్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ప్రత్యక్ష నిర్వహణలో దానవాయిపేట మసీదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం దానవాయిపేటలోని మదీనా మసీదు తూర్పు గోదావరి వక్ఫ్ బోర్డు ప్రత్యక్ష నిర్వహణలోకి తీసుకుంది. ఈ పరిపాలనా మార్పు 20 మే 2025 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని కాకినాడ వక్ఫ్ బోర్డు ఆడిట్ ఇన్‌స్పెక్టర్ షైఫ్ ధ్రువీకరించారు. మత సంస్థల సమర్థమైన నిర్వహణ సంరక్షణలో వక్ఫ్ బోర్డుకు సహకారం అందించాలని కోరుతున్నారు.

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన లీలాకృష్ణ

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మంగళగిరి ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, మండపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో లీలాకృష్ణ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, రైతంగానికి అండగా ఉంటామని తెలిపారు.

ఆరోగ్య సంరక్షణపై గర్భిణులకు అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆరోగ్య సంరక్షణపై గర్భిణులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అంబాజీపేట, ముక్కామల పిహెచ్‌సిల వద్ద వైద్యాధికారులు డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, డాక్టర్ టి.దివ్యశ్రీ అధ్యక్షతన ప్రపంచ ఎక్లంప్సియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణులు డెలివరీ ముందు లేదా డెలివరీ సమయంలో బిపి ఉంటే వైద్య నిపుణుల సలహా పొందడం తప్పనిసరని అన్నారు. ఎక్లంప్సియా వంటి హానికరమైన సమస్యలు నుంచి మిమ్మల్ని, మీ చిన్నారిని రక్షించుకోవాలని అన్నారు. డాక్టర్ టి.దివ్యశ్రీ మాట్లాడుతూ బిపిని అదుపులో ఉంచుకోవడం, శారీరక, మానసిక, ఒత్తిడిని తగ్గించే ఆరోగ్యకర జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో సిహెచ్ఒలు బి.అప్పారావు, రవికుమార్, ఆయా పిహెచ్‌సిల సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సమీపంలో కనకదుర్గ గుడి వెనకాల పేకాడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.24 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

సరస్వతి పుష్కరాలకు స్పెషల్ బస్సు

ప్రజాశక్తి - పెరవలి

సరస్వతీ నది పుష్కరాల నేపథ్యంలో తణుకు డిపో నుంచి ప్రత్యేక సర్వీసును ప్రారంభించామని, ఈ బస్సు 25న తణుకులో బయలు దేరుతుందని డిపో మేనేజర్ బప్పా గిరిధర్ కుమార్ తెలిపారు. వరంగల్ భద్రకాళి, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరి, కొండగట్టు ఆంజనేయ స్వామి, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల మీదుగా వెళతాయన్నారు. పుష్కర స్నానం తదుపరి రామప్ప దేవాలయ దర్శనం ఉంటుందన్నారు. టిక్కెట్ ధర రూ.2100గా నిర్ణయించామని తెలిపారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, డి.ముప్పవరం గ్రామం, డి.నెం.3-37, కాపురస్తులు, **శ్రీలంక సతీష్, తండ్రి: శ్రీను** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.W2916982** ది.15.05.2025న జిరాక్స్ తీసుకొను నిమిత్తం డి.ముప్పవరం గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

శ్రీలంక సతీష్, తండ్రి: శ్రీను
ఫోన్: 8142809825

రెండులింకు దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, పడమర చోడవరం, గ్రామ నివాసి అయిన, కూచిపూడి వినోద్ కుమార్. తండ్రి వెంకటేశ్వర రావుకు చెందిన. **నం.6991.- 6992**.ర్లు గల లింకు దస్తావేజులు,**8-5-2025**.వ. తేదీ న, చోడవరం నుండి అనంతపల్లి ఫోటో స్టార్ట్ నిమిత్తం మోటార్ సైకిల్ పై వెళుతూ ఉండగా మార్గమధ్యంలో సదరు దస్తావేజులు కలిగిన కవరు పడిపోయింది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

కూచిపూడి వినోద్ కుమార్
తండ్రి వెంకటేశ్వరరావు. డోర్. నెంబర్: 1-7B.
రామాలయం వద్ద. పడమర చోడవరం. నల్లజర్ల మండలం. తూర్పుగోదావరి జిల్లా. ఆంధ్రప్రదేశ్.
పిన్ నెంబర్.534111.
ఫోన్ నెంబర్.9492558999.

ప్రకటన

నా క్లయింటు TATA CAPITAL Limited, రాజమండ్రి రిప్రజెంటెడ్ బై మేనేజర్ వారి సంజాయిషి పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామ, డోర్ నెం. 6-10 రు కాపురస్తులు తైలం జేయేషు అమ్మిరాజు గారి కుమారుడు తైలం సీతారామాంజనేయులు గారి ది. 23-01-2025 రిజిష్టర్డు కాబడిన దఖలు దస్తావేజు రీత్యా దఖలు పొంది తదాది షెడ్యూలు ఆస్తిని సర్వ, సంపూర్ణ, స్వాధీన హక్కుభుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు. యిట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని తైలం సీతారామాంజనేయులు గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు TATA CAPITAL Limited, రాజమండ్రి వారికి అభ్యర్ధన చేసియున్నారు. కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై గాని, ఎవరికైననూ, చట్ట రీత్యా చెల్లదగు క్లయిములు గాని మరి ఏవిధమైన అభ్యంతరములు గాని ఉన్న యెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజుల లోపుగా లిఖితపూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆ దర్శిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్షయములు గానీ, చట్టపరముగా బైండు చేయజాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపైపొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు

1టవ ప్రతి: తూ.గో.జిల్లా, తాళ్ళపూడి (మం), శ్రీ వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో చేరిన, వేగేశ్వరపురం గ్రామ పంచాయితీలో గల వేగేశ్వరపురం గ్రామం తాలూకు రి. సర్వే నెం. 292-1సి రు దాఖలా 344 చ.గ.లలో స్థలంలో తూర్పు వైపు 140 చ.గ.ల స్థలం అందులో గల డోర్ నెం. 6-10 రు దాఖలా 736 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల పెంకుటిల్లుతో కూడిన స్థలము.

2వ ప్రతి: వేగేశ్వరపురం గ్రామం తాలూకు రి. సర్వే నెం. 292-1సి రు దాఖలా 344 చ.గ.లలో స్థలంలో తూర్పు వైపు 185 చ.గ.ల స్థలం అందులో గల డోర్ నెం. 6-10 రు దాఖలా 242 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. డాబా మరియు 50 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల ఆర్.సి.సి. లేవిట్రీ బాత్రూమ్‌తో కూడిన స్థలము.

3వ ప్రతి: వేగేశ్వరపురం గ్రామం తాలూకు రి. సర్వే నెం. 292- 1సి రు దాఖలా 344 చ.గ.లలో స్థలంలో పడమర వైపు 19 చ.గ.ల స్థలము (సమీప డోరు నెం. 6-10 రు).

పి.ఎస్.నాయుడు, అడ్వకేట్
డోర్ నెం. 2-146/1, వేగేశ్వరపురం,
తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా,
ఫోన్ నెం: 7670943492

అరకు కాఫీ కార్పొరేట్ ఆఫీసు ప్రారంభం



తొలి కాఫీ పొడి ప్యాకెట్‌ను కొనుగోలు చేస్తున్న శివరామసుబ్రమ్మణ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక గోకవరం బస్టాండ్ శ్రీలత హస్పిటల్ నాలుగో అంతస్తులో డాక్టర్ అనుసూరి ప్రియాంక, బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అరకు అరోమా కాఫీ కార్పొరేట్ ఆఫీస్ గురువారం ప్రారంభమైంది. డాక్టర్ అనుసూరి శ్రీనివాస్ దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడారు. ఈ కార్పొరేట్ ఆఫీస్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఫ్రాంచేజ్‌లు ఇస్తామన్నారు. ముఖ్య అతిథిగా ఎపిఐసిసి మాజీ చైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యం విచ్చేసి అరోమా ఉత్పత్తులను మొదటిగా కొనుగోలు చేశారు. రెండవ కొనుగోలు దారునిగా కిమ్స్ హస్పిటల్ డాక్టర్ రామరాజు నిలిచారు. విచ్చేసిన వారందరికీ డాక్టర్ ప్రియాంక అరకు అరోమా కాఫీ ఉత్పత్తుల విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి అరకు కాఫీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు డాక్టర్ కర్రి రామారెడ్డి, క్రెడాయ్ రాష్ట్ర చైర్మన్ బి.శ్రీనివాస్, ఆడిటర్ శేషగిరిరావు, అరవింద్, బిసి నాయకులు రెడ్డి రాజు, ఆర్కిటెక్ట్ నరసింహారావు, పద్మలత అనుసూరి, దేసిరెడ్డి బలరాంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

80 కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురం రేవులో శ్రీ లక్ష్మీ డ్రై ఫ్రూట్ షాపునకు చెంది గోడెన్‌లో కల్తీ నెయ్యిని పోలీసులు, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో గురువారం అధికారులు గోడౌన్‌పై దాడి చేసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 80 కేజీల కల్తీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమాచారాన్ని విఆర్ఒ జ్యోతి అమలాపురం ఫుడ్ సేఫ్టీ అధికారి పి.శ్రీకాంత్‌చౌదరికి అందజేశారు. దీంతో ఆయన గోడౌన్‌కు చేరుకుని 80 కేజీల కల్తీ నెయ్యిని సీజ్ చేసి శాంపిల్స్‌ను సేకరించారు. సంబంధిత శాంపిల్స్‌ను హైదరబాద్‌లోని ప్రయోగశాలకు తరలించారు. ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా సంబంధిత యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కళాజాతా ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వల్లూరు హెల్త్ సబ్ సెంటర్ వద్ద గురువారం ఎయిడ్స్‌పై వీధి నాటకం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు కల్చరల్ ఈవెంట్స్ కళా బృందంచే హెచ్ఐవి, ఎయిడ్స్ ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, సమాజంలో ఎలా జీవించాలి, ఎయిడ్స్, క్షయ, వ్యాధి సంబంధించి సుఖ వ్యాధులు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పి.స్వర్ణలత, చైల్డ్ లింక్ వర్కర్ జి.సుజాత, కౌన్సిలర్ నాగన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, బడుగువాని లంక

టెండరు నోటీసు

రి.క. నెం.03/2025 తేది.22-05-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామపంచాయతీకి 2025-2026 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 29-05-2025 తేదీన ఉదయం 11.00 ల వరకు బడుగువాని లంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయముల కొరకు గ్రామపంచాయతీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	అయిటము వివరములు	టెండర ధరావత్తు
1	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (పి.హెచ్. సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మరియు ఇతర ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుటకు	రూ. 100/-
2	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (పి.డబ్ల్యూ.ఎస్. సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుటకు	రూ. 100/-
3	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుటకు	రూ. 100/-
4	2025-26 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన స్వీపర్లు, ట్యాంక్ వాచరు	రూ. 100/-

గమనిక: గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- **శ్రీమతి దూలం వెంకటలక్ష్మి**
గ్రామపంచాయితీ,బడుగువానిలంక
ఆలమూరు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

సం/- **శ్రీచింతా వీరవెంకటరెడ్డి**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
బడుగువానిలంక, ఆలమూరు మండలం

IDBI BANK LTD — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ రికవరి, పైడా ఛాంబర్స్, 9-14-15, వి.ఐ.పి రోడ్డు, సిరిపురం, విశాఖపట్నం-530003, ఎ.పి.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు : శ్రీమతి నెక్కల వెంకటలక్ష్మి గారిని చెల్లించవలసిన బకాయి మొత్తం ది.08-01-2025 నాటికి రూ.4,39,183/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైతొమ్మిది వేల నూట ఎనభైమూడు రూపాయలు మాత్రమే) (ఋణగ్రహీత/ తనఖాదారు/ హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.12-03-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

బకాయిసొమ్ము చెల్లించడంలో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు**లు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, చట్టం 2002 సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.19-05-2025 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.08-01-2025 నాటికి రూ.4,39,183/- (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైతొమ్మిది వేల నూట ఎనభైమూడు రూపాయలు మాత్రమే) (ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరము
(రిజిస్ట్రర్ దస్తావేజు నెం.4515/2022 ప్రకారం తనఖావుంచబడిన షెడ్యులు ఆస్తి వివరములు):
శ్రీమతి నెక్కల వెంకటలక్ష్మికి చెందిన ఆస్తులు తనఖావుంచబడినవి :

షెడ్యూలు : పెద్దాపురం, వాలుతిమ్మాపురం, పియమ్ఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు సర్వే నెంబరు : 171 నందు సమీప డి.నెం.12-6-109 లో మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥ల విస్తీర్ణములో 1వ అంతస్థు నందు 430 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాల భాగములోని నిష్పతివాటా కలుపుకొని)ల విస్తీర్ణములో నిర్మించిన బ్లాక్ నెం.సి-12 లోని ఫేజ్ 1 నందు ఒక ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 6 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 22 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. బ్లాక్ హద్దులు (సి-12 బ్లాక్) : ఉత్తరం: సి-9, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** సి-11, **పడమర:** రోడ్. **1వ అంతస్థులోని ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 6 కు హద్దులు : ఉత్తరం:** యఫ్‌యఫ్-5, **దక్షిణం:** శూన్యాకాశము/లిఫ్ట్ ఏరియా, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా(1.8 మీ॥). అన్నింటితో కలిపి మరియు ఒకటేకాగల నిర్మాణాలు మరియు నిర్మాణాలు, ప్రస్తుతం మరియు భవిష్యత్తు కలుపుకొని.

తేది : 19-05-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

IDBI BANK LTD — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ రికవరి, పైడా ఛాంబర్స్, 9-14-15, వి.ఐ.పి రోడ్డు, సిరిపురం, విశాఖపట్నం-530003, ఎ.పి.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నందలి రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు : శ్రీమతి సూర్యవతి మానెం గారిని చెల్లించవలసిన బకాయి మొత్తం ది.09-12-2024 నాటికి రూ.4,38,266.40 పై॥ (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైఎనిమిది వేల రెండు వందల అరవైఆరు రూపాయలు మరియు పైసలు నలభై మాత్రమే) (ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-02-2025 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

బకాయిసొమ్ము చెల్లించడంలో **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు**లు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, చట్టం 2002 సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.19-05-2025 న స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.09-12-2024 నాటికి రూ.4,38,266.40 పై॥ (అక్షరాలా నాలుగు లక్షల ముప్పైఎనిమిది వేల రెండు వందల అరవైఆరు రూపాయలు మరియు పైసలు నలభై మాత్రమే) (ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు నోటీసు తరువాత చెల్లించిన బకాయి తగ్గించబడును)** మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు అనుకోకుండా సంభవించు ఖర్చులు, ఛార్జీలు ఇతర ఖర్చులతో **ఐడిబిఐ బ్యాంకు లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరము
(రిజిస్ట్రర్ దస్తావేజు నెం.3971/2022 ప్రకారం తనఖావుంచబడిన షెడ్యులు ఆస్తి వివరములు):
శ్రీమతి సూర్యవతి మానెంకి చెందిన ఆస్తులు తనఖావుంచబడినవి :

షెడ్యూలు : పెద్దాపురం, వాలుతిమ్మాపురం, పియమ్ఎవై(యు)-వైయస్ఆర్ జగనన్న నగర్ నందు సర్వే నెంబరు : 171 నందు సమీప డి.నెం.12-6-109 లో మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥ల విస్తీర్ణములో 1వ అంతస్థు నందు 430 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాల భాగములోని నిష్పతివాటా కలుపుకొని)ల విస్తీర్ణములో నిర్మించిన బ్లాక్ నెం.సి-17 లోని ఫేజ్ 1 నందు ఒక ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 7 కు చెందిన అవిభాజ్యపు భాగమైన 22 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమికి సంబంధించిన యావదాస్తి. బ్లాక్ హద్దులు (సి-17 బ్లాక్) : ఉత్తరం: సి-16, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** రోడ్, **పడమర:** సి-18. **1వ అంతస్థులోని ఫ్లాట్ నెం.యఫ్‌యఫ్ 7 కు హద్దులు : ఉత్తరం:** శూన్యాకాశము/లిఫ్ట్ ఏరియా, **దక్షిణం:** యఫ్‌యఫ్-8, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా(1.8 మీ॥). అన్నింటితో కలిపి మరియు ఒకటేకాగల నిర్మాణాలు మరియు నిర్మాణాలు, ప్రస్తుతం మరియు భవిష్యత్తు కలుపుకొని.

తేది : 19-05-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.